కేజీబీవీలోకి మళ్లీ వరద

- పరిశీలించిన ఎమ్మెల్యే సామేల్

కేజీబీవీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి, సెప్టెంబర్ 4 : మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కేజీబీవీ చుట్టూ మళ్లీ నీరు చేరింది. ఉపాధ్యాయులు కూడా లోపలికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వరద భయంతో మూడ్రోజులుగా పిల్లలెవరూ పాఠశాలకు రావడం లేదు. రెండు జాతీయ రహదారులు అర్వపల్లి మీది నుంచే వెళ్లడంతో రోడ్డు ఎత్తు పెరిగి ఇళ్లన్నీ లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల కూడా వరద ఇళ్లలోకి చేరుతోందని మండల వాసులు వాపోతున్నారు.

ఎమ్మెల్యే సామేల్ పరిశీలన..

కేజీబీవీ, జడ్పీహెచ్ఎస్, సంత ప్రాంతాలను ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం పరిశీలించారు. సూర్యాపేట ఆర్డీఓతో ఫోన్‌లో మాట్లాడి అధికారులందరూ కలిసి స్కూల్, లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి నీరు వెళ్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పవన్‌కుమార్, ఏఈ శ్రీకాంత్, నీటిపారుదల శాఖ ఏఈ హరిస్వరూప్, కార్యదర్శి జ్యోతి, ఎస్ఓ రాగారాణి, బైరబోయిన మహారాజు, సైదులు, మధుకర్ రెడ్డి ఉన్నారు.

తాసీల్దార్ కార్యాలయంలో సమీక్ష

అర్వపల్లి : ఎమ్మెల్యే ఆదేశాలతో తాసీలార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాశ్వత పరిష్కారం కోసం భూసర్వే చేసి కాల్వ ద్వారా నీటిని తరలించాలని ఆర్డీఓకు విన్నవించారు. కార్యక్రమంలో నేషనల్ హైవే డీఈ రవీందర్ తదితరులున్నారు.

బాధితులకు అండగా నిలబడదాం : ఎమ్మెల్యే పద్మావతి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడటౌన్, సెప్టెంబర్ 4 : వరద బాధితులకు అండగా నిలబడుదామని, ప్రతి ఒక్కరూ బాధితకుటుంబాలకు సాయం చేయాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పూర్తిస్థాయిలో పంట నష్టంపై వారం రోజుల్లో అధికారులు నివేదిక అందిస్తారన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 13 రహదారులు దెబ్బతిన్నాయని, మునగాల మండలం తాడ్వాయి గ్రామంలో బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. రెడ్లకుంటలో 70, తొగర్రాయిలో 300, కూచిపూడి తండాలో 300, గోండ్రియాలలో 350, కిష్టాపురం 200, రంగాయిగూడెం 300 చిలుకూరులో 150 మంది పునరావాస కేంద్రాల్లో ఉన్నారని, వారికి భోజనం సౌకర్యం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

ఇటీవల వర్షాలకు మరణించిన 34వ వార్డుకు చెందిన నాగం మురళీకృష్ణ, 31వ వార్డుకు చెందిన ఎరమళ్ల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి ఎమ్మెల్యే పద్మావతి బుధవారం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కోటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు, అధికారులున్నారు.

నడిగూడెంలో పర్యటన

నడిగూడెం : మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో బుధవారం ఎమ్మెల్యే పద్మావతి బాధితులను పరామర్శించారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎంఈఓ

గరిడేపల్లి మండలంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ ఛత్రూనాయక్

నేరేడుచర్ల(గరిడేపల్లి), సెప్టెంబర్ 4 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని గరిడేపల్లి ఎంఈఓ ఛత్రూనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14, 17 క్రీడా పోటీలను బుధవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్‌రావు, హెచ్ఎం సువర్ణ, నాగమణి, పీడీలు హుస్సేన్, రాంప్రసాద్, సైదిరెడ్డి, అంబేద్కర్, ప్రమీల, బాబు, ప్రదీప్, విజయలక్ష్మి, ధనమ్మ పాల్గొన్నారు.

పాఠాలు అర్థమయ్యేలా బోధించాలి : ఎంఈఓ సలీం షరీఫ్

నడిగూడెం : విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలను బోధించాలని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. మండల పరిధిలోని తెల్లబెల్లి జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్, హెచ్ఎం పద్మావతి, మండల నోడల్ అధికారి ఉపేందర్, ఆర్పీలు, వెంకటేశ్వర్లు, సురేశ్ పాల్గొన్నారు.

వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యం ధ్వంసం

నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో మద్యం ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు

నేరేడుచర్ల/ పాలకవీడు/ చింతలపాలెం, సెప్టెంబర్ 4 : వివిధ కేసుల్లో పట్టుబడగా సీజ్ చేసిన మద్యం సీసాలను బుధవారం ఆయా పోలీస్ స్టేషన్ల ఆవరణలో పోలీసులు ధ్వంసం చేశారు. నేరేడుచర్ల మండలంలో ఐడీ లిక్కర్ 18 లీటర్లు, ఐఎంఎఫ్ఎల్ 27 లీటర్లు, 87 లీటర్ల బీర్లు ధ్వంసం చేగా.. వీటి విలువ సుమారు రూ.71,700 ఉంటుంది. పాలకవీడులో మొత్తం 42 కాటన్ల మద్యాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. చింతల పాలెంలో 21 కాటన్ల మద్యం ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి లక్ష్మణ్ నాయక్, హుజూర్‌నగర్ ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఎక్సైజ్ డీటీఎఫ్ జిల్లా అధికారి డి.మల్లయ్య, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
AL3118 IL SUPER 8x2
Haulage 5350 MM (210)
2016 Model TS05UB9729
Deal No. AVK02003D
Cell No. 9959445310
D.No. 797, 1st Floor,
Bharath Reddy Complex
Opp: MRO Office, Main Road
Kodad-508206

CHANGE OF NAME
★I, BOLLA NADENDLA SUPRIYA, W/o. Bolla Sai Kishore, R/o. 11-128/B, Azad Nagar, Nr Master Minds School, Kodad-Mdl, Suryapet-508206.T.S. Changed my Name As NADENDLA SUPRIYA.
NT-334711

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ... శ్రీశైలం హైవే HMDA, DTCP ప్లాట్లు కలవు. ఇప్పుడు మాత్రమే తక్కువ ధరలో మహేశ్వరం, ముచ్చర్ల... మరో న్యూయార్క్. Cont: 8008091512.
NT-332640

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | సూర్యాపేట : 9182777635 | దేవరకొండ : 9182777635
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777100 | భువనగిరి : 9182777636

కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఉలక వాగు వంతెన నాలాపై అక్రమ నిర్మాణం

కోదాడలోని ఆర్ఎన్పీ ఫంక్షన్ హాల్ వద్ద నాలాపై అక్రమ నిర్మాణం

నిండా ముంచిన ఆక్రమణలు

- కోదాడలో నాలాలపై అక్రమ కట్టడాలు
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలోనూ నిర్మాణాలు

- ఫలితంగానే పట్టణాన్ని ముంచెత్తిన వరద
- మామూళ్ల మత్తులో అధికారుల అనుమతులు
- అక్రమ నిర్మాణాలను కూల్చాలని ప్రజల విజ్ఞప్తి

విజయవాడ ప్రధాన రహదారిపై నాలాపై నిర్మాణం

కోదాడ, సెప్టెంబర్ 4 : పట్టణంలో శనివారం కురిసిన కుండపోత వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోని పలు కాలనీలు నీట మునిగాయి. ఇళ్లలోకి వరద చేరడంతో పాటు ఉధృతికి ఇద్దరు మృతి చెందగా పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం జరిగింది. దీనంతటికీ నాలాలను ఆక్రమించి కట్టడాలు చేపట్టడమే కారణమని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షం కురిసిన ప్రతిసారీ పట్టణంలో ఎంతో కొంత నష్టం జరుగుతూనే ఉంది. అదే విధంగా పట్టణంలోని పెద్దచెరువు సమీపంలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఆక్రమణదారులు యథేచ్ఛగా నిర్మాణాలు చేపట్టారు. పెద్ద మొత్తంలో మామూళ్లు తీసుకొని ఈ అక్రమ కట్టడాలకు అధికారులు అనుమతులిచ్చారని పట్టణ వాసులు చెప్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల వరద మప్పు ఉంటుందని మున్సిపల్ అధికారులకు గతంలోనే పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని కొంతమంది చెబుతున్నారు. వారి నిర్లక్ష్యమే ఇప్పుడు పట్టణ ప్రజలకు శాపమైంది. పట్టణాన్ని వరదలు ముంచెత్తి ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ప్రజలు బిక్కుబిక్కు మంటున్నా.. మున్సిపల్ అధికారులు నామ మాత్రంగా సహాయక చర్యలు చేపట్టి చేతులు దులుపుకున్నారు.

నాలాల దురాక్రమణ..

కోదాడ-హుజూర్‌నగర్ రహదారిలో ప్రవహిస్తున్న ఉలకవాగు 50 అడుగుల వెడల్పులో ఆరు ఖానాలతో నిర్మించిన వంతెన కింది నుంచి సజావుగా ప్రవహించేది. ఇప్పుడు వంతెనకు ఇరువైపులా అక్రమ కట్టడాలు వెలియడంతో నాలా పది అడుగులకు కుదించుకుపోయింది. దీంతో మొన్నటి వర్షానికి శ్రీమన్నారాయణ కాలనీ మునిగిపోయింది. సూర్యాపేట రోడ్డులో ఆర్ఎన్పీ పంక్షన్ హాల్ వద్ద 21 అడుగుల వెడల్పు గల నాలాపైనే ఏకంగా నిర్మాణాలు జరుగడంతో అది ఐదు అడుగులకు కుదించుకు పోయింది. దీంతో వరద సాఫీగా వెళ్లే దారి లేక రోడ్లన్నీ మునిగిపోయాయి. ఫలితంగా శ్రీనివాసనగర్, రంగా థియేటర్ వరకు వరద చేరింది. ఇండ్లు, సెల్లార్లలోకి నీళ్లు వచ్చి రూ.లక్షల్లో నష్టం జరిగింది. ఇదే ప్రాంతంలో నాలాలపై స్లాబులు వేసి మరీ ఇల్లు నిర్మించారు. ఇక పెద్ద చెరువు అలుగు నుంచి ప్రవహించే నీరు కోదాడ, ఖమ్మం వెళ్లే తమ్మర వంతెన కింది నుంచి నీరు ప్రవహిస్తుంది. ఇక్కడ వంతెనలో సగం ఖానాలను మూసేసి వెంచర్లు ఏర్పాటు చేయడంతో వరద ప్రవాహం షిరిడీ సాయినగర్‌ను ముంచెత్తింది. హుజూర్‌నగర్, గుడిబండ, సీసీరెడ్డి పాఠశాలకు వెళ్లే రహదారిపై నాలాలపైనే అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో భవానీ నగర్, శ్రీరంగాపురంలోని ఇండ్లు నీట మునిగాయి. ఇదిలా ఉండగా కోదాడ పెద్ద చెరువు పరిధిలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వందలాది నిర్మాణాలు జరిగాయి. వీటిలో కోదాడ పబ్లిక్ క్లబ్, టీడీపీ కార్యాలయం, క్రాంతి కళాశాల, తేజ టాలెంట్ స్కూల్, ఎస్ఆర్‌వీ ఫంక్షన్‌హాల్‌లో పాటు బహుళ అంతస్తుల నిర్మాణాలు మున్సిపల్ అధికారుల అనుమతితోనే నిర్మించడం గమనార్హం. ఈ అక్రమ కట్టడాల వల్ల చుట్టుపక్కల ఇండ్లలోకి నీళ్లు చేరాయి. ఉన్నతాధికారులు కలుగజేసుకొని తక్షణమే నాలాలు ఆక్రమించి చేసిన నిర్మాణాలు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న కట్టడాలను కూల్చివేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలి

నాళాలపై అక్రమ నిర్మాణాలతో పట్టణానికి వరద ప్రమాదం పొంచి ఉందని గత నాలుగు దశాబ్దాల నుంచే మున్సిపల్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేశాను. కోదాడ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు కూడా ఇచ్చాను. అయినప్పటికీ ఒక్కరు కూడా పట్టించుకోలేదు. ఫలితంగా ఇప్పుడు కోదాడను వరదలు ముంచెత్తాయి. ప్రాణ నష్టంతో పాటు పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగింది. దీనికి కారకులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమ కట్టడాలను కూల్చి వేస్తేనే భవిష్యత్‌లో వరద ముప్పు తగ్గుతుంది.

– కుదరవెల్లి బసవయ్య, కోదాడ

పంటలను సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు

సూర్యాపేట రూరల్ : కాసరబాదలో పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ విద్యార్థులు

సూర్యాపేట రూరల్/ మునగాల, సెప్టెంబర్ 4 : మధ్యప్రదేశ్ ఓరియంటల్ యూనివర్సిటీకి చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ కోర్సు విద్యార్థులు బుధవారం గ్రామీణ వ్యవసాయ విధానాలు తెలుసుకునేందుకు సూర్యాపేట మండల పరిధిలోని కాసరబాద గ్రామాన్ని సందర్శించారు. అదే విధంగా సికింద్రాబాద్ లయోలా అకాడమీ వ్యవసాయ డిగ్రీ కళాశాల విద్యార్థులు మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామాన్ని సందర్శించారు. కేవీకే శాస్త్రవేత్త నరేశ్ వారికి గ్రామీణ వ్యవసాయంపై వేర్వేరుగా అవగాహన కల్పించారు.

నీట మునిగిన పంటపై అవగాహన

మోతె : నీట మునిగిన మిరప, పత్తి, పంటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై బుధవారం కృషివిజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు మండల పరిధిలోని మామిళ్లగూడెం రైతువేదికలో రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్త డి.నరేశ్ మాట్లాడతూ మిరప మొక్కలు తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా, 10 గ్రాముల పంచదార కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు.కార్యక్రమంలో శాస్త్రవేత్త కిరణ్, ఏఓ అరుణ ఉన్నారు.

డ్రాగన్ పంటతో అధిక లాభాలు

- ఉద్యాన శాఖ జిల్లా అధికారి నాగయ్య

శ్రీనివాసపురంలో డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ జిల్లా అధికారి నాగయ్య

హుజూర్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 4 : డ్రాగన్ ఫ్రూట్ పంట సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యాన శాఖ జిల్లా అధికారి నాగయ్య అన్నారు. మండలంలోని శ్రీనివాసపురంలో సేంద్రియ డ్రాగన్ ఫ్రూట్స్ పంటను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట క్లస్టర్ అధికారి ప్రదీప్తి ఉన్నారు.

ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా యాదయ్య

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 4 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా పెరుమళ్ల యాదయ్యను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈయన సూర్యాపేట కళాశాలలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలన్నారు. ఉపాధ్యక్షుడిగా జానపాటి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా డి.విజయ నాయక్, కోశాధికారిగా ధార పాండయ్యను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భాను నాయక్, మద్ది మడుగు సైదులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చర్లను తొలగించడం సరికాదు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 4 : ఎస్సీ గురుకులాల నుంచి గెస్ట్ లెక్చర్లను తొలగించడం సరికాదని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. 3500స్టాఫ్‌ను తొలగించడం రేవంత్ సర్కార్ చేతగాని తనానికి నిదర్శనమని చెప్పారు.

నల్లగొండకు 4 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 4 : సూర్యాపేట డిపో నుంచి వయా నకిరేకల్, తాటికల్, సూరారం మీదుగా ప్రయాణికుల సౌకర్యార్థం 4 ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు డీఎం సురేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ప్రయాణికులు తక్కువ సమయంలో నల్లగొండకు చేరుకోవచ్చని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కంది పంటకు మంచి ధర

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 4 : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో కంది పంట క్వింటాల్‌కు గాను రూ. 10001 ధర పలుకడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఆరుగురు రైతులు 18 క్వింటాళ్ల కంది పంటను తీసుకు రాగా, 12మంది రైతులు 50క్వింటాళ్ల పెసర్లకు తీసుకొచ్చారని దీని ధర క్వింటాల్‌కు రూ.7319 పలికినట్లు మార్కెట్ సెక్రటరి ఆర్.సంతోశ్ కుమార్ తెలిపారు.

టీబీ నిర్ధారణ శిబిరం

అర్వపల్లి, సెప్టెంబర్ 4 : మండల కేంద్రంలో బుధవారం టీబీ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. సామాజిక ఆరోగ్య అధికారి బిచ్చానాయక్ మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉంటే సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయమవుతుందన్నారు. కార్యక్రమంలో సైదమ్మ, వీరయ్య, కిరణ్, శకుంతల పాల్గొన్నారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీకి కౌన్సిలింగ్

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 4 : మండల పరిధిలోని బాలెంల గ్రామ సమీపంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను వివిధ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్స్‌పాల్ డాక్టర్ నీలా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్ కంప్యూటర్స్, బీకామ్ జనరల్, ఎంపీసీ పీసీ, ఎమ్ఎస్‌డీఎస్, బీజెడ్‌సీ, ఎమ్‌జెడ్‌సీ గ్రూపుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయడానికి ఈనెల 5, 6 తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాల ప్రాగణంలో స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

సూర్యాపేలోని కళాశాలలో..

సూర్యాపేట అర్బన్ : జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నేడు, రేపు స్పాట్ అడ్మిషన్లను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవళిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ,బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు సర్టిఫికెట్లతో కళాశాలలో నిర్వహించే కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 79070 97709కు సంప్రదించాలని సూచించారు.

కారు, ట్రాక్టర్ ఢీ.. ముగ్గురికి గాయాలు

అనంతగిరి, సెప్టెంబరు 4 : మండలంలో శాంతినగర్ వద్ద కారు, ట్రాక్టర్ ఢీకొని బుధవారం ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న సర్వీస్ రోడ్డు నుంచి ట్రాక్టర్ హైవే పైకి అకస్మాత్తుగా రావడంతో అదే సమయంలో కోదాడ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు ఒక్కసారిగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న డ్రైవర్ గోపి, పవన్, ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం ముగ్గురినీ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపారు.

వాటర్ హీటర్ షాక్.. మహిళ మృతి

అనంతగిరి, సెప్టెంబర్ 3 : మండలంలోని వాయిలసింగారంలో వాటర్‌హీటర్ షాక్ కొట్టి మహిళ మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తెలగపల్లి చిలకమ్మ (35) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేది. మంగళవారం రాత్రి స్నానం చేయడం కోసం బకెట్‌లో నీళ్లు పోసి వాటర్ హీటర్‌ను పెట్టింది. స్విచ్ ఆఫ్ చేయకుండా హీటర్‌ను తీసే క్రమంలో విద్యుదాఘాతానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలున్నారు. తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపారు.

తొగర్రాయిలో ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



తొగర్రాయి ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ నందలాల్ పవార్

కోదాడ రూరల్, సెప్టెంబర్ 4 : మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఇంటింటికీ తిరిగి నష్టపోయిన వారి వివరాలను సేకరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన గ్రామంలో తిరిగి స్థానికులతో మాట్లాడి ఆదుకుంటామని భరోసా కల్పించారు. గురువారం నుంచి అధికారులు సర్వే నిర్వహించి వివరాలను సేకరించాలని ఆదేశించారు. ముందుగా తెగిపోయిన బ్రిడ్జిని పరిశీలించి మరమ్మతులు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్, ఎంపీఓ రంగన్న, కార్యదర్శి అభిలాష్ ఉన్నారు.

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి : కలెక్టర్

సూర్యాపేట : మట్టి గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో మట్టి విగ్రహాల అవగాహన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పర్యావరణ శాఖ ఇంజినీర్ డాక్టర్ బీ సంగీత , మృధుల, డీపీఆర్వో రమేశ్ పాల్గొన్నారు.

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

ఇద్దరు దొంగలు అరెస్టు

- 13బైక్‌లు, 3.7తులాల బంగారు ఆభరణాలు సీజ్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 4 : నాలుగు చైన్ స్నాచింగ్, 10 బైక్ దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఇద్దరు దొంగలను తిరుమలగిరి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ 3.95లక్షల విలువైన 13బైకులు, రూ.1.49లక్షల విలువైన 3.7తులాల బంగారు అభరణాలు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. తిరుమలగిరి ఎస్ఐ సురేశ్ మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేపడుతుండగా అనుమానస్పదంగా అడ్డగూడూరు నుంచి సూర్యాపేట వైపుకు వెళ్తున్న తుంగతుర్తి మండలం గానుగుబండకు చెందిన పోలెపాక రమేశ్, అర్వపల్లి మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జీడిజెడ్డి నరేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. 2020 ఆగస్టులో తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామం హరిశ్చంద్ర తండా మార్గమధ్యంలో నడుచుకుంటూ వెళ్తున్న మహిళను బెదిరించి మెడలో ఉన్న పూస్తెల తాడు దొంగిలించినట్లు తెలిపారు. ఈ నిందితులు పలుచోట్ల 10బైక్‌లు దొంగతనం చేసినట్లు అంగీకరించారు. రమేశ్‌పై పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో 28 కేసులున్నాయి. ఈ సందర్భంగా సీసీఎస్ ఎస్ఐ శివకుమార్, నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్‌రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ శ్రీకాంత్, తిరుమలగిరి ఎస్ఐ సురేశ్, సీసీఎస్ సిబ్బందిని కేసు లీడ్ చేసిన సూర్యాపేట డీఎస్పీ రవిని ఎస్పీ అభినందించారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి : ఎస్పీ

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 4 : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. గ్రీన్‌క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను జిల్లా పోలీస్ కార్యా